సాక్షి చిత్తూరు

గురువారం । 7 । సెప్టెంబర్ । 2023



భద్రత నడుమ నాడు-నేడు

పాఠశాలల్లో చేపట్టిన నాడు- నేడు పనుల వద్ద కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. - 8లో



వైఎస్సార్‌సీపీ జెండాల కాల్చివేత

పలమనేరు మండలం ఎస్‌ఆర్‌ఆర్ పురంలో వైఎస్సార్‌సీపీ జెండాల కాల్చివేతపై పోలీసులు కేసు నమోదు చేశారు. - 8లో

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	34	25
తిరుపతి	34	24
తిరుమల	30	21
గూడూరు	37	28
నగరి	35	26

న్యూస్‌రీల్

వరసిద్ధుని బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానం



మంత్రి రోజాను ఆహ్వానిస్తున్న ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చే యాలని పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కే రోజాకు కాణిపాక ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు ఆహ్వాన పత్రిక అందించారు. నగ రిలోని మంత్రి నివాసంలో బుధవారం సాయంత్రం ఆలయ చైర్మన్, ఈఓ మర్యాదపూ ర్వకంగా కలిశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి, వేదపండితులచే ఆశీర్వ చనం అందించారు.

స్వామివారి ధ్వజస్తంభానికి రాగిరేకులు



రాగి రేకులను ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ధ్వజస్తంభానికి రాగిరేకు లను సిబ్బంది బుధవారం ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల కంటే ముందు స్వామివారి ధ్వజస్తంభానికి రాగి రేకుల ఏర్పాటుకు ఇది వరకే బాలాలయం ధ్వజస్తంభం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. దీనిపై ఆలయ సిబ్బంది ధ్వజస్తంభానికి రాగిరేకులు ఏర్పాటు చేస్తున్నారు. బ్రహ్మోత్సవాల కల్లా పూర్తి చేయ నున్నట్లు తెలిపారు.

గృహం.. అగ్రస్థానం!

పేదోడి సొంతింటి కల సాకారం చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కం కణం కట్టుకున్నారు. జిల్లా వ్యాప్తంగా పేద లకు ఇంటి స్థలాలతోపాటు ఇళ్లు కూడా నిర్మించి ఇచ్చేందుకు శ్రీకారం చుట్టారు. అం దులో భాగంగా జిల్లా గృహనిర్మాణ శాఖ లక్ష్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేసి రాష్ట్రం లోనే అగ్రస్థానంలో నిలిచింది. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిం చడంతో ఈ విజయం సాధ్యమైంది. మరో వైపు జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేప ట్టింది. ఆ దిశగా అధికార యంత్రాంగం పరు గులు తీస్తోంది. తద్వారా ప్రభుత్వం ఇళ్లతో పాటు ఊళ్లను నిర్మిస్తోంది.

- రాష్ట్రంలోనే చిత్తూరుకు ప్రథమ స్థానం
- లక్ష్యం సాధించిన గృహ నిర్మాణశాఖ
- నిర్దేశించింది 40 వేలు.. నిర్మించింది 42 వేలు

సాక్షి, చిత్తూరు : గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాల్లో రాష్ట్రంలోనే చిత్తూరు జిల్లా మొదటి స్థానం దక్కించుకుంది. జిల్లాకు దశల వారీగా 73,584 గృహాలు మంజూరయ్యాయి. ఇం దుకోసం రూ.1,324.51 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటి వరకు 68,512 నిర్మా ణాలు ప్రారంభించారు. వీటికి రూ.896.65 కోట్లు ఖర్చుచేశారు. గృహ నిర్మాణాలకు సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో డీఆర్‌డీఏ ద్వారా 35 వేల మం దికి రుణాలు మంజూరు చేశారు. పట్టణ పరిధిలో మెప్మా ద్వారా 8,915 మందికి రుణాలు ఇవ్వడంతో నిర్మాణాల్లో పురోగతి కనిపించింది.



జగనన్న కాలనీ (ఇన్‌సెట్) పూర్తయిన ఇంటి వద్ద లబ్ధిదారు

నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణాలు

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం ముమ్మరంగా సాగుతోంది. నాణ్యతా లోపం ఉండకూడదన్న సత్సంకల్పంతో పనులు సాగుతున్నాయి. జిల్లాలో గృహ నిర్మాణాలకు సంబంధించి మొదటి దశలో 40 వేల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దే శించారు. కానీ, తొలి దశలోనే ఆ మార్కును జిల్లా అధిగమించి రాష్ట్ర స్థాయిలో మొదటిస్థానంలో నిలి చింది. జిల్లాలో మొత్తం 517 లేఔట్లు ఉన్నాయి. ఇం దులో ఇప్పటివరకు మొత్తం 42,343 గృహ నిర్మా ణాలు పూర్తి చేసుకోవడం విశేషం.



జగనన్న కాలనీలో పర్యటిస్తున్న అధికారులు(ఫైల్)

నియోజవర్గం	మంజూరు	పూర్తయినవి
చిత్తూరు	9717	4775
గంగాధర నెల్లూరు	10,407	6463
కుప్పం	7898	3959
నగరి	5708	3014
పలమనేరు	13307	8046
పుంగనూరు	15778	9341
పూతలపట్టు	10769	6745
	73,584	42,343

జగనన్నకు రుణపడి ఉంటాం.



నా భర్త టైలర్. వచ్చే ఆదాయం ఖర్చులకే సరి పోదు. సొంత ఇల్లు కలగానే మిగి లిపోతుందను కున్నా. అయితే జగనన్న ప్రభుత్వం రాగానే, బొమ్మిదొడ్డి లేఅవుట్లో ఇంటి స్థలం కేటా యించారు. మహిళా సంఘాల నుంచి రుణం తీసుకున్నా. ఇంటి నిర్మాణం పూర్తి చేశాను. కొంత అదనంగా ఖర్చయినా, మాకంటూ ఒక ఇల్లు వచ్చింది. ప్రస్తుతం ఈ ఇల్లు స్థలంతో పాటు సుమారు రూ.10 లక్షల వరకు విలువ చేస్తుంది. కాలనీలో నీరు, విద్యుత్ సౌకర్యం కల్పించారు. జగన న్నకు జీవితాంతం రుణపడి ఉంటాం.

– జ్యోత్స్న, పలమనేరు

తొలిదశలోనే లక్ష్యం పూర్తి



రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని వారికి స్థలంతోపాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించింది. జిల్లాలో 73 వేల మందికి ఇళ్లు మంజూరయ్యాయి. వాటి నిర్మాణాలకు సంబంధించి అనుమతులు వచ్చాయి. ప్రభుత్వం వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించింది. అధికార యంత్రాంగం సమష్టిగా కృషి చేయడంతో నిర్మాణాలు వేగ వంతమయ్యాయి. దీంతో తొలిదశలోనే నిర్ణయించిన 40వేల గృహ నిర్మాణాల లక్ష్యాన్ని పూర్తిచేసి రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించాం . మిగిలిన గృహ నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాం.

– పద్మనాభం,
పీడీ, గృహనిర్మాణ శాఖ, చిత్తూరు

జిల్లాలో 42,343 గృహాలు సిద్ధం



చిత్తూరు జిల్లాలోని 31 మండలాల్లో మొత్తం 73 వేల మందికి ఇంటి నిర్మాణాలు చేప ట్టాలని అనుమతులు ఇచ్చాము. ఇందులో 517 కాలనీల్లో నిర్మాణాలు సాగుతున్నాయి. జిల్లాలో 42,343 గృహాలు పూర్తయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా తొలిదశలో చేపట్టనున్న సామూహిక ప్రారంభోత్సవాలకు చిత్తూరు జిల్లా సిద్ధంగా ఉంది. ప్రభుత్వం నిర్ణయించిన మేరకు లక్ష్యాలను సాధించడానికి గృహ నిర్మాణ శాఖ, ఎంపీడీవోలు, సచివాలయ సిబ్బంది వలంటీర్లు సమష్టిగా కృషి చేసి, విజయం సాధించారు. ఫలితంగా నేడు గృహ నిర్మాణంలో జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించింది.

– షణ్మోహన్ సగిలి,
జిల్లా కలెక్టర్, చిత్తూరు

లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం



కలెక్టర్ ఆధ్వర్యంలో గృహ నిర్మాణ శాఖ లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం. అధి కార యంత్రాంగం సమష్టిగా కృషి చేయడం వల్లే ఇది సాధ్యమైంది. ఇంకా వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలను పూర్తి చేయించాల్సిన బాధ్యత కూడా అధికారులపై ఉంది. ఇప్ప టికే కలెక్టర్ నుంచి వలంటీర్ వరకు అన్ని స్థాయిలో అధికారులు గృహ నిర్మాణాలు పూర్తి చేయడానికి కంకణబద్ధులై పనిచేస్తున్నారు. రానున్న రోజుల్లో లబ్ధిదారులందరూ సొంత ఇంటి కల సాకారం చేసుకో వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఆ దిశగా కృషి చేస్తున్న అధికార, పాలనా యంత్రాంగానికి అభినందనలు.

– పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి,
రాష్ట్ర విద్యుత్, అటవీ శాఖా మంత్రి

రేపు సీఎండీ సమావేశం

చిత్తూరు కార్పొరేషన్: డిస్కం(రాయలసీమ, నెల్లూరు జిల్లాలు) పరిధిలోని ట్రాన్స్‌కో ఈఈలతో సీఎండీ సంతోషరావు శుక్రవారం సమావేశం కాను న్నారు. ఈ మేరకు సంబంధిత ఈఈలకు సమాచారం అందింది. ఆ రోజు తిరుపతిలోని సీఎండీ కార్యాలయంలో పలు అభివృద్ధి పనులపై సీఎండీ సమీక్షించనున్నారు.

కార్మికుల జీవితాల్లో వెలుగులు



కార్మికులకు చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి రోజా, చిత్రంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం

- ఎస్వీ షుగర్స్‌ను రెండు సార్లు మూయించిన ఘనత బాబుదే
- రైతుల పక్షపాతి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి
- వేతన బకాయిలు రూ.21.36 కోట్లు విడుదల
- కార్మికులకు చెక్కుల పంపిణీ

రేణిగుంట: మూడు దశాబ్దాలపాటు విరాజిల్లిన గాజు లమండ్యం ఎస్వీ షుగర్ ఫ్యాక్టరీని దురుద్దేశపూరితంగా రెం డుసార్లు మూయించి, రైతుల పొట్టకొట్టిన ఘనత చంద్ర బాబుదేనని రాష్ట్ర పర్యాటక, క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. రేణిగుంట మండలం గాజులమండ్యంలోని ఎస్వీ షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో ఫ్యాక్టరీ కార్మికులకు వేతన బకా యిల మొత్తం రూ.21.36 కోట్ల చెక్కుల పంపిణీ కార్యక్ర మంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంతో కలిసి మంత్రి పాల్గొన్నారు. అనంతరం 368 మంది కార్మికులకు సంబం ధించిన వేతన బకాయిలు రూ.21.36 కోట్ల చెక్కులను ఆమె పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ లాభాలబా టలో పయనిస్తున్న ఎస్వీ షుగర్ ఫ్యాక్టరీని స్వార్థ ప్రయోజ నాల కోసం 2003లో ఒకసారి మూసేస్తే దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయిన వెంటనే 2004లో పునః ప్రారంభించారన్నారు. అయితే 2014లో చంద్రబాబు మళ్లీ ఎస్వీ షుగర్స్‌తోపాటు చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీని, చిత్తూరు విజయ డెయిరీని మూసి వేసి జిల్లా రైతులకు తీరని అన్యాయం చేశారన్నారు. అయితే తాము ఎస్వీ షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు, రైతుల కష్టాలను సీఎం జగన్‌మోహన్‌రె డ్డికి వివరించడంతో షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల వేతన బకాయిలు 9 ఏళ్లకు సంబంధించి రూ.21.36 కోట్లు విడు దల చేశారన్నారు. ఎస్వీ షుగర్ ఫ్యాక్టరీ స్థానంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను త్వరలోనే ఏర్పాటు చేసేందుకు అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ షుగర్ ఫ్యాక్టరీ కోసం ఈ ప్రాంత రైతులు పడుతున్న కష్టాలను తాను ప్రత్యక్షంగా చూశానన్నారు. అయితే జగనన్న ఇప్పటికే రైతుల బకాయిలను పూర్తిగా చెల్లించగా, ఇప్పుడు కార్మికు లకు వేతన బకాయిలను చెల్లించారన్నారు. తాను శ్రీకాళ హస్తి నియోజకవర్గంలో 30ఏళ్లలో జరగని అభివృద్ధిని చేసి చూపానన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ హెరిటేజ్ కంపెనీ కోసం జిల్లాలో విజయ డెయిరీని మూసేసి పాడి రైతులకు చంద్రబాబు తీరని ద్రోహం చేశారని చెప్పారు. అనంతరం 368 మంది కార్మి కులకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ షుగర్ ఫ్యాక్టరీ ఎండీ రవిబాబు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఆదికేశవరెడ్డి, రేణిగుంట ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీ టీసీ సభ్యురాలు టి.సంధ్యారాణి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లం రవిచంద్రారెడ్డి, సర్పంచ్ గంగారి రమేష్, జువ్వల దయాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు జువ్వల ధనంజయరెడ్డి, వెంకటరమణారెడ్డి, మన్యం శ్రీనివాసులురెడ్డి, ప్రభాకర్, నగేషం, మునిశేఖర్‌రెడ్డి, రహీం, మండల కోఆప్షన్ సభ్యుడు సుభాన్‌రాజ తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన కార్మికులు

చంద్రబాబు, చినబాబు జైలుకెళ్లడం ఖాయం

త్వరలోనే టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన తన యుడు నారా లోకేష్ జైలుకెళ్లడం ఖాయమని మంత్రి ఆర్‌కే రోజా స్పష్టం చేశారు. గాజులమండ్యంలో మంత్రి మీడి యాతో మాట్లాడుతూ అమరావతిలో రూ.2వేల కోట్లకు పైగా అక్రమాలు చేసి, ఐటీ నోటీసులిచ్చినా చంద్రబాబు, ఆయన తనయుడు నారా లోకేష్ తేలు కుట్టిన దొంగల్లాగా మౌనంగా ఉన్నారని విమర్శించారు. సీఆర్‌డీఏను 'చంద్ర బాబు రియల్ దోపిడీ అథారిటీ'గా మార్చేశారని, ఈ వ్యవ హారంలో మరిన్ని అక్రమాలు వెలుగు చూసి చంద్రబాబు, లోకేష్ త్వరలోనే జైలుకెళుతారన్నారు. ఇంత జరుగుతున్నా దత్తపుత్రుడు ఎందుకు నిలదీయలేదని, చంద్రబాబు చేసిన అక్రమాల్లో పవన్‌కల్యాణ్‌కు ప్యాకేజీ అందిందా..? అనేది ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాష్ట్రంలో ఏదో జరిగిపోతోందం టూ సాక్షాత్తూ సీఎంపై విమర్శలు చేశారని, అయితే అమ రావతి అక్రమాలపై చంద్రబాబుకు ఐటీ శాఖ నోటీసులి చ్చినా ఎందుకు నోరు మెదపలేదని ఆమె ప్రశ్నించారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ సత్య హరిశ్చంద్రుడు బతికి ఉంటే చంద్రబాబు చెప్పే అబద్ధా లకు తల పగలగొట్టుకుని చచ్చిపోయేవారన్నారు. బాబు బూటకపు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. 2024లోనూ జగనన్న మరిన్ని ఎక్కువ సీట్లతో ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు.

ఆరోగ్య సురక్షకు పకడ్బందీ ప్రణాళికలు



ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీనివాసులు

చిత్తూరు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమా నికి పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం విజయ వాడ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ ముఖ్య కార్య దర్శి కృష్ణమోహన్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. అనంతరం ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వివిధ రకాల వ్యాధిగ్రస్తులను వలంటీర్, ఏఎన్‌ఎంలు సంయుక్తంగా గుర్తించాలన్నారు. అందుకు మండల స్థాయిలో ఎంపీడీవో, తహసీల్దార్, డాక్టర్, సీడీపీవోలతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో డీఎంహెచ్‌వో, డీసీహెచ్‌ఎస్, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా అధికారి, వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కో-ఆర్డినేటర్లతో కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. ముందస్తుగా 15 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. ఆ తర్వాత ఈ నెల 30 నుంచి 40 రోజుల పాటు క్షేత్రస్థాయిలో సంబంధిత తేదీల్లో క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో నిర్వహించే క్యాంపుల్లో ఏపీ వైద్య విధాన పరిషత్ నుంచి ప్రత్యేక డాక్టర్లు, ఆరోగ్య శ్రీ డాక్టర్లు పాల్గొంటారన్నారు. దీనిపై విస్తృతం గా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యాధి గ్రస్తుల వివరాలు వలంటీర్ యాప్‌లో నమోదు చేసుకో వాలని చెప్పారు. ఈ కాన్ఫరెన్స్‌లో డీఎంహెచ్‌వో ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బీటెక్ విద్యార్థిని అదృశ్యం

పుంగనూరు: పట్టణంలోని తాటిమాకులపాళ్యానికి చెందిన యువతి (21) రెండు రోజుల క్రితం అదృశ్యం కావడంతో బుధవారం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు ఆ యువతి మదనపల్లెలో బీటెక్ చదువుతోంది. మంగళవారం ఇంటి నుంచి కళాశాలకు వెళ్లిన యువతి సాయంత్రం తిరిగి రాకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు స్నేహితులను విచారించింది. ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, బాలిక ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

'చిల్లర' కేటుగాళ్లు.. రూ.10వేలు కొట్టేశారు!



నగదుతో ఉడాయిస్తున్న కేటుగాళ్లు

చౌడేపల్లె: చిల్లర కావాలంటూ రూ.10వేల నోట్ల కట్ట లాక్కుపోయారా నాయనా అంటూ ఆ వ్యాపారి లబోదిబోమన్నాడు. ఆపై పోలీస్ స్టేషన్‌కు పరుగులు తీశాడు. మండల కేంద్రంలోని పలమనేరు మార్గంలో ఉన్న పల్లారి ఏజెన్సీ సిమెంటు షాపు వద్దకు బుధవారం మధ్యాహ్నం 12.20 గంటల సమయంలో ఇద్దరు దుండగులు వచ్చారు. దుకాణంలో ఉన్న గోపాలకృష్ణయ్యను రూ.500కు చిల్లర కావాలని అడిగారు. ఆ పెద్దాయన వంద రూపాయల నోట్ల కట్ట నుంచి చిల్లర తీసి ఇస్తుండగా, హఠాత్తుగా ఆ యువకులు అతడి చేతిలోని నోట్లకట్టను లాక్కుని తాము వచ్చిన సిల్వర్ కలర్ స్కూటీపై ఉడాయించారు. క్షణాల వ్యవధిలో ఆ కేటుగాళ్లు సోమల మార్గం వైపు పారిపోయారు. పెద్దాయన కేకలకు స్పందించిన కొందరు బైకుల్లో వారిని వెంబడించే యత్నం చేసినా ఫలించలేదు. సీసీ ఫుటేజీలో ఈ దృశ్యాలు రికార్డు అయ్యాయి. దీని ఆధారంగా బాధిత వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

భద్రత నడుమ నాడు-నేడు పనులు

- మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం
- రెండోదశలో 1180 బడులు, 30 కళాశాలల్లో పనులు
- అంచనా వ్యయం రూ.424 కోట్లు
- ప్రస్తుతం రూ.129 కోట్ల పనులు పూర్తి



పుత్తూరు మండలం కేటీ పురం పాఠశాలలో సంప్ వర్క్ వద్ద భద్రతా చర్యలు



పుత్తూరు తమిళ పాఠశాలలో భద్రతా చర్యలు

పుత్తూరు రూరల్: పేద వర్గాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దిన ఘనతను నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దక్కించుకున్నారు. విద్యారంగ అభివృద్ధికి విప్లవాత్మకమైన పథకాలను అమలు చేస్తున్నారు. ఇందులో ప్రధానమైనది నాడు-నేడు పథకం. ఈ పథకం ద్వారా గదులకు టైల్స్, అందమైన ఆవరణలు, రంగురంగు బొమ్మలతో తరగతి గది గోడలు, అధునాతన మరుగుదొడ్లు, ఆర్వో సిస్టమ్ వాటర్ ప్యూరిఫయ్యర్లతో తాగునీరు వంటి మరెన్నో వసతులను సమకూర్చారు. ఈ పథకం కొనసాగింపుగా రెండో దశ పనులను సైతం ప్రారంభించారు. ఈ పనుల నేపథ్యంలో పిల్లల భద్రతే ధ్యేయంగా ప్రభుత్వం పటిష్ట చర్యలకు శ్రీకారం చుట్టింది. జిల్లా విద్యా శాఖ అధికారులకు మార్గదర్శకాలను జారీచేసింది. స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కమిషనర్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలో నాడు-నేడు రెండవ దశ పనుల కింద రూ.424 కోట్ల అంచనా వ్యయంతో 1,180 పాఠశాలలు, 30 జూనియర్ కళాశాలల్లో పనులు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు రూ.129 కోట్ల మేర పనులు పూర్తయ్యాయి.

ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ఇవి

- నాడు-నేడు రెండవ దశ పనులు జరుగుతున్న పాఠశాలల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన ఏర్పాట్లు చేయాలి.
- భద్రత ఏర్పాట్లను జిల్లా, మండల అధికారులు స్వయంగా స్కూళ్లకు వెళ్లి పరిశీలించాలి.
- తల్లిదండ్రుల కమిటీ, ఇంజినీర్‌తో కలిసి ప్రధానోపాధ్యాయుడు పాఠశాల ఆవరణ మొత్తం పరిశీలించి, ప్రమాదాలు జరిగే ప్రదేశాలను, పరికరాలను గుర్తించాలి.
- గుర్తించిన ప్రాంతాల్లోకి పిల్లలు ఎవరూ వెళ్లకుండా చూడాలి. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, సేఫ్టీ టేపులతో కంచెలు ఏర్పాటు చేయాలి.
- పిల్లలు, సిబ్బంది రాకపోకలకు సురక్షిత మార్గాలు ఏర్పాటు చేయాలి.
- స్కూలు తెరవడానికి ముందు, స్కూల్ సమయం ముగిసిన తర్వాతే యంత్రాలు, పరికరాలు, మెటీరియల్ తొలగించాలి.
- కూల్చివేతలు చేపట్టేటప్పుడు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. చుట్టుపక్కల ఆస్తులకు నష్టం జరగకుండా చూడాలి.
- వ్యర్థాలను పాఠశాలలకు దూరంగా తరలించాలి.
- పనులు చేస్తున్న కార్మికులు, ఇంజినీర్లు హెల్మెట్, స్టీల్ బూట్లు, మాస్కులు ధరించాలి.
- విద్యుత్ లైన్లు ఎక్కడ పడితే అక్కడ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- అగ్ని ప్రమాదాలు, ఇతర సందర్భాల్లో అత్యవసర నిష్క్రమణ ప్రణాళికలు రూపొందించాలి.
- పాఠశాల ఆవరణలో గుంతలన్నీ పూర్తిగా పూడ్చివేయాలి. ఎక్కడా నీరు నిల్వలేకుండా చర్యలు తీసుకోవాలి.
- పనులు జరిగే ప్రదేశంలో ప్రథమ చికిత్స కిట్ ఉంచాలి.
- ఈ జాగ్రత్తలన్నీ తీసుకొని ఫోటోలతో సహా విద్యాశాఖకు నివేదికలు పంపించాలి.

తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నాం



నాడు-నేడు పనులు జరుగుతున్న ప్రతి పాఠశాలలో తరచూ తనిఖీలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకొంటున్నాం. ఎంఈఓలు నిరంతరం భద్రత చర్యలను, పనులను పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలో పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే 30 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులను సైతం సకాలంలో పూర్తిచేయడానికి తగిన చర్యలు చేపడుతున్నాం.

– సి.విజయేంద్రరావు, డీఈఓ, చిత్తూరు



చిత్తూరు బులియన్

బంగారం :	
24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.60,000
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,500
వెండి:	
హోల్‌సేల్ ధర (కిలో)	రూ.75,000
రిటైల్ వెండి గ్రాము	రూ.77.00

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి



మృతిచెందిన డ్రైవర్ మోహన్

పూతలపట్టు: రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చెందిన ఘటన బుధవారం మండల పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ సురేష్ కథనం మేరకు తమిళనాడులోని తిరువణ్ణామలై జిల్లా సాలైనూర్ గ్రామానికి చెందిన జి.మోహన్(39) లారీ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం రాత్రి శ్రీకాళహస్తి నుంచి కేరళలోని కొల్లం ప్రదేశానికి వెళ్తుండగా మార్గమధ్యంలో నీవానది సమీపంలో ముందు వెళ్తున్న లారీని ఢీకొన్నారు. తీవ్రంగా గాయపడిన మోహన్‌ను చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. బుధవారం పోస్టుమార్టం అనంతర మోహన్ మృతదేహాన్ని బంధువులకు అప్పగించి, కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మండల స్థాయిలోనే పరిష్కారం

చిత్తూరు కలెక్టరేట్ : మండల స్థాయిలోనే ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసినట్లు ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రతివారం బుధ, శుక్రవారాల్లో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని చెప్పారు. ప్రజల సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించేందుకు మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అధికారులు తప్పక హాజరుకావాలని గైర్హాజరైతే శాఖాపరంగా చర్యలుంటాయని ఆయన హెచ్చరించారు. ఈ నెల 8వ తేదీన ఐరాల ఎంపీడీవో కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి నిర్వహించే కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

షెడ్యూల్ ఇలా....

పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండల కేంద్రంలో ఈ నెల 8వ తేదీ, పుంగనూరు నియోజకవర్గం సోమలలో ఈ నెల 13న (బుధవారం), 15న కుప్పం మండల కేంద్రంలో, 20న పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణిలో, 22వ తేదీ చిత్తూరు నియోజకవర్గం గుడిపాలలో, 27వ తేదీ జీడీ నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పంలో, 29న నగరి నియోజకవర్గం విజయపురంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీనివాసులు వెల్లడించారు.

చిత్తూరు శివారుల్లో చోరీ

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగర శివారుల్లోని వైఎస్సార్ నగర్ కాలనీలో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. బాధితుల కథనం మేరకు.. తమిళనాడులోని వేలూరులో ప్రైవేటు ఉద్యోగం చేసే చంద్రశేఖర్ భార్యతో కలిసి వేలూరులో ఉంటున్నారు. అయితే వారానికి ఓ రోజు చిత్తూరులోని ప్రశాంత్ నగర్ సమీపంలో ఉన్న వైఎస్సార్ కాలనీలోని సొంతింటికి వస్తుంటాడు. బుధవారం ఉదయం చిత్తూరుకు వచ్చి చూసేసరికి, ఇంటి తలుపు పగులగొట్టి, ఇంట్లో ఉన్న 16 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.4 వేల నగదు, నాలుగు పట్టు చీరలు చోరీ అయినట్లు గుర్తించాడు. వెంటనే పోలీసులకు సమాచారమందించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు చిత్తూరు తాలూకా పోలీసులు విచారణ చేపట్టారు.

షిరిడీ ఎక్స్‌ప్రెస్‌కు కుప్పంలో స్టాపింగ్



షిరిడీ ఎక్స్‌ప్రెస్ రైలుకు పూజలు చేస్తున్న ఎంపీలు, ఎమ్మెల్సీలు

కుప్పం: కొన్ని సంవత్సరాల నాటి కుప్పం వాసుల కల సాకారమైందని ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ తెలిపారు. తొలిసారిగా కుప్పం రైల్వే స్టేషన్‌లో బుధవారం ఆపిన షిరిడీ ఎక్స్‌ప్రెస్ రైలుకు పూజలు చేశారు. వారు మాట్లాడుతూ, మూడు రాష్ట్రాల కూడలిలో ఉన్న కుప్పం రైల్వే స్టేషనల్ అన్ని రైళ్లు ఆపాలని ఎన్నోసార్లు వినతులు, నివేదికలు ఇచ్చిన మేరకు, ఈ రైలుకు స్టాపింగ్ ఇచ్చినట్లు ఎంపీ వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్, సాయిమాత సేవాట్రస్టు వ్యవస్థాపకులు జగదీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

చెరుకు రైతులకు తీపికబురు

నగరి : నగరి, పిచ్చాటూరు పరిసర ప్రాంతాల్లోని చెరుకు రైతుల అభ్యర్థనను దృష్టిలో ఉంచుకుని వారికి నెలవాయి ఎస్ఎన్‌జే షుగర్స్ అండ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ క్రషింగ్‌కు 2023–24 ఏడాదికి గానూ అనుమతి ఇస్తున్నట్లు కంపెనీ ఏజీఎం వరదరాజన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెరుకు పంటను రైతుల వారీగా అగ్రిమెంటు చేయించుకుని ఒక క్రమ పద్ధతిలో క్రషింగ్‌కు తీసుకోవడానికి యాజమాన్యం నిర్ణయించిందన్నారు. నగరి, పిచ్చాటూరు ప్రాంతంలోని చెరుకు పరిశ్రమ మూతపడిన కారణంగా తిరిగి ప్రారంభించే వరకు ఆ ప్రాంత చెరుకు రైతులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకూడదని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జోన్ రైతులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఆయా ప్రాంతాల వారీగా అందుబాటులో ఉన్న ఎస్ఎన్‌జే సిబ్బందిని రైతులు కలిసి సెప్టెంబర్ 15వ తేదీ లోపు వారి పంటను అగ్రిమెంట్ చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు నగరి ఏరియా ఏఓ ఆర్.రవిచంద్రన్–7093526370, పిచ్చాటూరు ఏఓ సురేంద్ర నాయుడు –8179590770ను, ఫిర్యాదుల నిమిత్తం కేన్ ఏజీఎం కె.వరదరాజన్‌ను 9063963579ను సంప్రదించాలని సూచించారు.

13న రెడ్ రన్ మారథాన్

చిత్తూరు రూరల్: ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ ఈనెల 13వ తేదీన 5కే రెడ్ రన్ మారథాన్ నిర్వహించనున్నట్లు జిల్లా క్షయ నివారణ అధికారి వెంకట ప్రసాద్ తెలిపారు. ఇందుకు 17–25 ఏళ్ల లోపు విద్యార్థులు అర్హులన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఐడీ కార్డు, ఆధార్ కార్డు, కళాశాల సిఫార్సు పత్రంతో చిత్తూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలోని జిల్లా క్షయ నివారణ కార్యాలయంలో ఈ నెల 11వతేదీ లోపు సమర్పించాలని చెప్పారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు 13న ఉదయం 5.30 గంటలకు మెసానికల్ మైదానానికి చేరుకోవాలన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి నగదు బహుమతి ఉంటుందన్నారు.

వైఎస్సార్ సీపీ జెండాల కాల్చివేతపై ఫిర్యాదు

- టీడీపీ నాయకులపై కేసు నమోదు

పలమనేరు: మండలంలోని కల్లాడు సచివాలయ పరిధిలోని ఎస్ఆర్ఆర్ పురంలో కొందరు టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీ జెండాలు, ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన ఘటన బుధవారం వెలుగు చూసింది. సీఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాలు..మంగళవారం ఆ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అక్కడి వైఎస్సార్‌సీపీ నాయకులు ఎటు చూసినా గ్రామాల్లో పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీనిపై ఆగ్రహించిన అక్కడి టీడీపీ నాయకులు ఉద్దేశపూర్వకంగా వాటిని దహనం చేసినట్లు తెలిసింది. అంతేకాకుండా వాళ్లు కాల్చిన జెండాలను వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఇది గమనించిన గ్రామస్తుడు చంద్ర పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పలమనేరు ఎస్ఐ సుబ్బారెడ్డి దీనికి కారణమైన టీడీపీ నాయకులు గణేష్, అతని అనుచరులైన శివ, ఆనంద, గణపతి, మరికొందరిపై కేసు నమోదు చేశారు. ఇలా ఉండగా, ఇదే విషయమై మండల నాయకులు బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తమ పార్టీకి జనం నుంచి లభించిన స్పందన చూసి టీడీపీ నాయకులు ఇలా చేస్తున్నారని పార్టీ కన్వీనర్ బాలాజీ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

16న ప్రచార రథం ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశు

కాణిపాకం(యాదమరి): జిల్లాలో కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ప్రచార రథం ఈ నెల 16న ప్రారంభించనున్నట్లు ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు తెలిపారు. కాణిపాకంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల గ్రామాల్లో అక్టోబర్ 15వ తేదీ వరకు విస్తృతంగా ధర్మ ప్రచారం చేసేందుకు దేవదాయ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. మంత్రి ఆర్‌కే రోజా ఈ నెల 16న రథాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. దీనికి చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు హాజరు కానున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓలు ఎస్వీ కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, హరిమాధవరెడ్డి పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో ఉదయం నుంచే అన్నదానం

కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవ కాలంలో ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ఉచిత అన్నప్రసాదం అందించనున్నట్లు ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు తెలిపారు. ఈ నెల 18 చవితి రోజు నుంచి 21 రోజుల పాటు స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు 21 రోజుల పాటు ఉచిత అన్నప్రసాదం ఇవ్వనున్నట్లు వివరించారు. ఉచిత అన్నప్రసాదానికి భక్తులు, దాతలు విరాళం అందిస్తే దేవస్థానం అధికారులు స్వీకరిస్తారని తెలియజేశారు.

మద్యం మత్తులో యువకుడి ఆత్మహత్య

రామకుప్పం: మద్యం మత్తులో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్‌హెచ్ఓ మురళీబాబు కథనం మేరకు, మండలంలోని ననియాలతండాకు చెందిన గోపినాయక్(23) తన మిత్రులతో కలసి ఎకో టూరిజం సమీపంలో మద్యం తాగారు. మద్యం మత్తులో మిత్రుల మధ్య గొడవ జరిగింది. అనంతరం మిత్రులు గోపీనాయక్‌ను ఇంటి వద్ద వదిలివెళ్లారు. ఈ క్రమంలో రాత్రి గోపినాయక్ ఇంటి పైకప్పు కొక్కికి ఉరివేసుకుని మృతి చెందాడు. సమాచారమందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుని అన్న నాగరాజు నాయక్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అన్నదానానికి కూరగాయల వితరణ



కూరగాయలు నింపిన వాహనాలకు పూజలు చేస్తున్న దాతలు

శాంతిపురం: తిరుమల, కాణిపాకం ఆలయాల నిత్య అన్నదాన కార్యక్రమాలకు స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, ఎంకే పురం ఎంపీటీసీ సభ్యుడు లోకనాథరెడ్డి 11.50 టన్నుల కూరగాయలను సమర్పించారు. బుధవారం కూతేగానిపల్లి క్రాసులో వాహనాలకు వంగ, మునగ, గుమ్మడి, పందిరి వంగ, తదితర కూరగాయలు నింపి పంపారు. తిరుమల శ్రీవారి ఆలయానికి 9 టన్నుల కూరగాయలను టీటీడీ పంపిన టెంపోలో నింపారు. మరో వాహనంలో 2.5 టన్నుల కూరగాయలను కాణిపాక వినాయకుడి అన్నదానం కోసం పంపారు. మిత్రుల సహకారంతో కూరగాయలు సేకరించి పంపుతున్నట్లు జెడ్పీటీసీ శ్రీనివాసులు చెప్పారు. వాహనాలకు చేసిన పూజల్లో వైస్ ఎంపీపీ పట్టాభి, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కష్ణమూర్తి, సర్పంచ్ గజ్జల మోహన్, ఎంపీటీసీ సభ్యుడు దేవేంద్రప్ప, నాయకులు సుకుమార్, విజయకుమార్, మురళీరెడ్డి, కేశవులు, రమేష్ రెడ్డి, సుధాకరరెడ్డి, రమేష్, శంకర్, సోము తదితరులు పాల్గొన్నారు.